## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి : పి.శ్రీవాణి


మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేటలీగల్, ఫిబ్రవరి 25 : మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి కోరారు. సంస్థ ఫుల్ అడిషనల్ చార్జ్ చైర్మన్ డాక్టర్ ఎం.శ్యామ్‌శ్రీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కరించడంలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉందన్నారు. అలాగే మన జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలని, అందుకోసం న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.

## స్నేహితుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ


వీర సింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

అనంతగిరి, ఫిబ్రవరి 25 : మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ స్నేహితుడు పూసపాటి వీరసింహారెడ్డి ఈ నెల 19న అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అఫ్జల్, బీఆర్ఎస్ నాయకులు, సైదులు, బోసు, సైదా, పుల్లయ్య తదితరులున్నారు.

## సామూహిక జన్మదిన వేడుకలు


సామూహిక జన్మదిన వేడుకులను నిర్వహిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెన్షనర్ల భవనంలో పలువురి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పూర్ణచంద్రారెడ్డి, సీహెచ్ వీరభద్రరావు, రాంరెడ్డి, రంగారెడ్డి, సత్యనారాయణ, సుందరయ్య, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి ఉన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్‌లో విజ్ఞాన మహోత్సవం


ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

మునగాల, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మునగాల విజ్ఞాన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంఈఓ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తయారు చేసిన 76 సైన్స్ ప్రయోగాలను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో గుండు సైదులు, ఒరుగంటి రవి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి నర్సింహ, సైదయ్య గౌడ్, శ్రీనివాస్, అలీ, గోవర్ధన్, జ్యోతి, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలిన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 25 : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 52 మంది ఎమ్మెల్సీ ఓటర్లున్నారని తెలిపారు.

## కల్మల్‌చెర్వులో నిక్షయ్ శివిర్


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : టీబీ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని డాక్టర్ మాధవ్ కుమార్ అన్నారు. 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్‌చెర్వు గ్రామంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరంలో 51 మందికి తెమడ పరీక్షలు, 106 మందికి ఎక్స్‌రే టెస్టులు, 97మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ సురేందర్, ప్రసాద్, సంధ్యారాణి, హెచ్‌ఎస్ సబిత, ఎల్‌టి .మమత, హైందవరెడ్డి, రవళి, సుజాత తదితరులున్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : నాగిరెడ్డి


స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేస్తున్న దృశ్యం

చింతలపాలెం, ఫిబ్రవరి 25 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ చేసి మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వధువు కావలెను**

ఆర్య వైశ్య అబ్బాయి 1989, M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 14x2=28 వేలు, ఆస్థి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు.

NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638 |


# ఇందిరమ్మ ఇండ్లు పత్రాలకే పరిమితమా?

- బీమ్లా తండాలో 28 మంది ఎంపిక
- తుది జాబితాలో మాత్రం 11 మంది పేర్లే..
- పంచాయతీ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ఆందోళన


అధికారులతో వాగ్వాదానికి దిగిన బీమ్లా తండా వాసులు

చివ్వెంల,ఫిబ్రవరి 25 : కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు కోసం గత నెల 26న మండలంలోని బీమ్లా తండాను ఎంపిక చేసి హడావిడిగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసింది. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా తండాలో 28 మందికి మంజూరు పత్రాలు అధికారులు అందజేశారు. పథకం అమలు చేసేనాటికి మాత్రం 11 మంది పేర్లు మాత్రమే తుది జాబితాలో ఉన్నాయనడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

### నిలిచిన శంకుస్థాపన

మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు అధికారులు ముగ్గు పోసి శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో సమాచారం అందుకున్న తండావాసులు తమకూ మంజూరు పత్రాలు ఇచ్చారని, తమక్కూడా ఇండ్లు మంజూరు చేయాలని కోరగా.. మీ పేర్లు జాబితాలో లేవని అధికారులు తెలుపడంతో అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఏటు తేల్చలేని అధికారులు అక్కడి నుంచి వెళ్లి పోయారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని, గత నెలలో ఇచ్చిన జాబితా ప్రకారం ఇండ్లు ఇవ్వాలని బీమ్లా తండా వాసులు కోరారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని బీమ్లా తండాలో ఇండ్ల శంకుస్థాపనకు వచ్చిన అధికారుల ముందే ఇండ్ల మంజూరు పత్రాలను చింపి వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు..

### ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలి



గత నెలలో తండాలో మీటింగ్ పెట్టి ఇందిరమ్మ ఇంటి పట్టా ఇచ్చారు. కానీ ఇప్పుడు ఇల్లు కట్టు కుందామంటే అధికారులు జాబితాలో నా పేరు లేదంటున్నారు. నాకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నేను నిరుపేద వికలాంగుడిని. నేను ప్రస్తుతం నా సోదరుడి ఇంట్లో ఉంటున్నాను. అధికారులు నా పరిస్థితి గుర్తించి నాకు ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలి.

– ధరావత్ రాజు

### కిరాయి ఇంట్లో ఉంటున్నా..



నాకు పెండ్లయిన కాన్నుంచి మేము కిరాయి ఇంట్లోనే ఉంటున్నం. గత నెల అధికారులు నాపేరు లిస్టులో ఉందని చెప్పగానే కిరాయి ఇల్లు కష్టాలు తీరి పోయాయి అనుకున్న. ఇప్పుడు ఫైనల్ లిస్టులో నా పేరు లేదంటున్నారు. రీ సర్వే ఎప్పుడు చేశారో నాక్కూడా తెలియదు. మా తండాలో అందరు పనులకు పోయిన తర్వాత వచ్చి సర్వే చేసుకుని వెళ్లారు. మాకు సమాచారం కూడా లేదు. అధికారులు మా తండాను సందర్శించి న్యాయం చేయాలి. అర్హులందరికీ ఇండ్లు ఇప్పించాలి.

– ధరావత్ మంజుల

## మేళ్లచెర్వులో శివరాత్రి జాతరకు సర్వం సిద్ధం


వేడుకలకు ముస్తాబైన మేళ్లచెర్వు శివాలయం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 25 : మేళ్లచెర్వు శివాలయంలో ప్రతి సంవత్సరం 5 రోజుల పాటు శివరాత్రి వేడుకలు నిర్వహిస్తారు. ఈసారి కూడా మార్చి 2 వరకు జంగమయ్య జాతరను మేళ్లచెర్వులో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వయంభు శంభులింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఎద్దుల పందేలు, కబడ్డీ పోటీలకు నిర్వాహకులు రంగం సిద్ధం చేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

### నేడు మేళ్లచెర్వుకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నేరేడుచర్ల : ఈనెల 26న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ విడుదల


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కోదాడటౌన్, ఫిబ్రవరి 25: పట్టణంలోని కట్టకమ్మ గూడెం బైపాస్ రోడ్డులో మార్చి 2 నుంచి 7 వరకు నిర్వహించే కేపీఎల్ సీజన్-2, కోదాడ బైపాస్ టీమ్-2 ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ నిర్వాహకులు మంగళవారం పట్టణంలో పోస్టర్ ఆవిష్కరించారు. టెన్నిస్ బాల్‌తో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, తెలంగాణ, ఆంధ్రా నుంచి జట్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మొదటి బహుమతి 50,116ను రంగిశెట్టి వెంకటప్పయ్య ఇవ్వనుండగా, ద్వితీయ బహుమతి కత్రం శ్రీకాంత్‌రెడ్డి 30,116, తృతీయ బహుమతి షేక్ మస్తాన్ 20,116, చతుర్థ బహుమతి 10,116 రాజస్థాన్ మిత్రబృందం అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8790515905, 9705218623, 80742 43294నంబర్‌కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో యువజన నాయకులు, ఎస్‌కే అలీమ్, లగాన్ టీమ్ కెప్టెన్ దస్తగిరి, క్రీడాకారులు, నాని, లాజర్, నిసార్, సతీశ్, పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడిని నివారించాలి : సీపీఎం


మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గల సుందరి భిక్షమయ్య భవన్‌లో మంగళవారం మాజీ సర్పంచ్ ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, వెంకటేశ్వర్లు, ఏనాల సోమయ్య, మాజీ ఎంపీటీసీ జుట్టుకొండ కలమ్మ, అర్జున్, దోసపాటి భిక్షం, సుధాకర్, శ్రీనివాస్, మట్టయ్య తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : ఈనెల 27న జరుగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో మొత్తం 458 ఓటర్లున్నారు. వారు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పోలింగ్ కేంద్రాలను మండలానికి ఒక్కటి సిద్ధం చేశారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నది.



## చేతి సంచితో పర్యావరణానికి మేలు : నరేందర్

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 25 : చేతి సంచి వాడటం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని గ్రీన్‌క్లబ్ ట్రస్టు చైర్మన్ ముప్పారపు నరేందర్ అన్నారు. మండల పరిధిలోని బాలెంల ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించి క్లాత్‌తో తయారు చేసిన చేతి సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, అశోక్, వెంకటేశ్వర్లు, సైదులు, సోమశేఖర్, సోమయ్య, పద్మావతి, సంధ్యారాణి, చంద్రశేఖర్, పుల్లయ్య, వెంకటయ్య, ఖాదర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో కూడా సూర్యాపేట గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు.

## 25శాతం ఫీజు మినహాయింపును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 25 : ప్లాట్ రెగ్యులరైజేషన్ చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించే 25శాతం ఫీజు మినహాయింపును పొందాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద 26-8-2020 వరకు రిజిస్ట్రేషన్ గల డాక్యుమెంట్ ఫీజు రూ.వెయ్యి చెల్లించి తమ డాక్యుమెంట్లతో మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో సంప్రదించి రెగ్యులరైజేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఫీజుపై 25శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని, మార్చి 31 వరకు మాత్రమే ఈ రాయితీ ఉంటుందని పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

మద్దిరాల, ఫిబ్రవరి 25 : మండలంలోని గోరెంట్ల జడ్పీహెచ్‌ఎస్‌లో డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళాకారులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మలయ్య, పాఠశాల హెచ్‌ఎం షరీపున్నీసాబేగం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ : బీఆర్ఎస్

నూతనకల్, ఫిబ్రవరి 25 : మోసపూరిత మాటలతో నమ్మించి రైతాంగాన్ని రేవంత్ రెడ్డి సర్కారు మోసం చేసిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగైనా గెలువాలన్న దురాశతో అమలు కాని హామీలిచ్చి ఇప్పుడు రైతుభరోసాలో కోతలతో పాటు ప్రతి పథకాన్ని కాలరాసే పన్నాగం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు చూడి లింగారెడ్డి, రాంరెడ్డి, లింగరాజు, మొగుళ్ల వెంకన్న, బత్తుల విద్యాసాగర్, వీరుయాదవ్, బత్తుల విజయ్ ఉన్నారు.

## నేడు సూర్యాపేట మార్కెట్‌కు సెలవు

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సంతోశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ తెరుచుకోదని, వ్యాపారులు, రైతులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

## వ్యక్తి రిమాండ్

చివ్వెంల, ఫిబ్రవరి 25 : హత్యాయత్నం కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకుని మంగళవారం రిమాండ్ చేసినట్లు ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు. ఈనెల 21న మండలంలోని జి.తిరుమలగిరికి చెందిన మోతె హన్మంతుపై మండలంలోని మోదీన్‌పురం గ్రామానికి చెందిన రేవల్లి మహేశ్ దాడీ చేసిన ఘటనలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మహేశ్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో హన్మంతు తనకు చేతబడి చేశాడని భావించి నెల 21న హన్మంతు జి. తిరుమలగిరి డబుల్‌బెడ్రూమ్ ఇండ్ల సమీపంలో నీటి కుంటలో చేపలు పడుతుండగా మహేశ్ వెనుక నుంచి దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. హన్మంతు కుమారుడు దశరథ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు చెప్పారు.

## ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ నివాలిక

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 25 : గర్భాశయ క్యాన్సర్ బాధితులు భయాన్ని వీడి యశోదా దవాఖాన మలక్‌పేటలో ఆరోగ్యశ్రీ ద్వారా అందించే ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ ఆర్.నివాలిక అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాజు హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

## సీనియర్ న్యాయవాది వెంకటేశ్వర్లు మృతి


జటంగి వెంకటేశ్వర్లు

సూర్యాపేటలీగల్, ఫిబ్రవరి 25 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆయన మృతి పట్ల సూర్యాపేట మొదటి అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.శ్యామ్‌శ్రీ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు పర్వీన్ కౌసర్, రజిత గోపు, ఎన్.అపూర్వ రవళి, రమణ, బార్ అసోసియేసన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సుదర్శన్‌రెడ్డి, డి.మల్ల య్య, న్యాయవాదులు బి.భిక్షమయ్య, డి.ఉ మాపతి, టి.శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ కోర్టు విధులను గంట పాటు సస్పెండ్ చేశారు.

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

చివ్వెంల/సూర్యాపేట టౌన్ : వెంకటేశ్వర్లు మృతదేహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు భూక్యా సంజీవ్ నాయక్, మాజీ జడ్పీటీసీ రౌతు నర్సింహారావు, సత్యం, నాగు నాయక్, భద్రూ నాయక్ ఉన్నారు.

మోతె : మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్‌కు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ ఎలిమినేటి రమేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు అజిత్, మిక్కిలినేని సతీశ్, రాఘవపురం మాజీ సర్పంచ్ గుండాల గంగులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

- జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి భానునాయక్


మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి భానునాయక్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి భాను నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ, డీఈసీ సభ్యుడు జానపాటి కృష్ణయ్య, గుడిపాటి లక్ష్మయ్య, డాక్టర్ మద్దిమడుగు సైదులు, నెహ్రూ యువజన కేంద్రం స్టేట్ ఆర్గనైజర్ ప్రవీణ్ సింగ్, ఏఈఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : డీఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ, ఫిబ్రవరి 25 : విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రాఘవరామారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధ్యక్షత వహించన ఈ సమావేశంలో అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, జ్యోతిలక్ష్మి, అన్వేశ్ పాల్గొన్నారు.

## సైన్స్‌పై విద్యార్థులు ఇష్టం పెంచుకోవాలి : దుర్గా ప్రసాద్


అవగాహన కల్పిస్తున్న జెవీవీ రిసోర్స్ పర్సన్ పీవీ దుర్గాప్రసాద్

మఠంపల్లి, ఫిబ్రవరి 25 : విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని జెవీవీ రీసోర్స్ పర్సన్ పీవి దుర్గాప్రసాద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బిల్యానాయక్ తండా జడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ వారోత్సవాల్లో భాగంగా ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాము, వీరబాబు, కాంతయ్య, వర్దాపురం హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## కబడ్డీ క్రీడాకారుడికి సన్మానం


కబడ్డీ క్రీడాకారుడు అనిల్‌ను సన్మానిస్తున్న యువత

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన సంకలబుడ్డి అనిల్ తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తిరిగి గ్రామానికి వస్తున్న సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఆయనను గ్రామ యువత సన్మానించారు. కార్యక్రమంలో బుడిగే సతీశ్‌కుమార్, చామకూరి వినోద్, పనికుమార్, సతీశ్, వీరస్వామి, వినయ్, మనోజ్, నవీన్, వేణు, సంజయ్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి : ఎంపీడీఓ లక్ష్మి



సజ్జాపురంలో నర్సరీని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ లక్ష్మి

పాలకవీడు, ఫిబ్రవరి 25 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. మండలంలోని సజ్జపురం గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం, నర్సరీని ఆమె తనిఖీ చేసి మాట్లాడారు.

## నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి : ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : మండల పరిధిలోని గ్రామాల్లో గల నర్సరీలను ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ సరోజ సూచించారు. మంగళవారం గరిడేపల్లిలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని ఆమె పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 32గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.గరిడేపల్లి గ్రామ పంచాయతీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీఓ రాయికింది సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, వాచర్ కానుగు పద్మ తదితరులున్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : నరసింహారెడ్డి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 25 : విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మద్ది నరసింహారెడ్డి అన్నారు. స్థానిక సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన లక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మొదటి సంవత్సర ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.10వేలు, నలుగురికి రూ.2వేలు, ఇద్దరికి రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకం అందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ హైమావతి, కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, కరస్పాండెంట్ బాలగౌడ్, ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.